






# జిల్లాకు కొత్త సారథి ఎవ్వరు?









**త్రిసభ్య కమిటి ఎవ్వరి పేర్లు ప్రతిపాధిస్తారో?**

**-పార్టీని నమ్ముకుని సేవ చేసిన వారికే ఛాన్స్ అంటున్న హైకమాండ్**





**-టిడిపి హైకమాండ్ ఎవరిని గుర్తించేనో?**

**-పార్లమెంటు అధ్యక్ష పదవిపై నెలకొన్న ఉత్కంఠ**

**-నేడు జిల్లాలో పర్యటించనున్న త్రిసభ్య కమిటి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రాజంపేట పార్లమెంట్ కమిటీల ప్రతిపాదనల కోసం ఆనం రామనారాయణరెడ్డి, గన్ని వీరాంజనేయులు, వై. నాగేశ్వరరావు యాదవ్ లను పరిశీలకులుగా నియమించారు. ఈ ముగ్గురు పరిశీలకులు సోమవారం నాడు అన్నమయ్య జిల్లాలోని రాయచోటి లో సమావేశం కానున్నారు. ఈ పరిశీలకులు జిల్లాలోని ముఖ్య నేతలతో చర్చించి అర్హుల పేర్లను సీల్డ్ కవరలో టిడిపి అధిష్టానానికి అందివ్వనున్నారు. తర్వాత అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకోనుంది. ఇప్పటికే రాజంపేట నియోజక వర్గానికి చెందిన ఒక ముఖ్యనేత ముస్లీం మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తి పేరును ముందుకు తీసుకొని వచ్చినట్లు సమాచారం. అదే విధంగా మదనపల్లె నియోజక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకుడిని పార్లమెంటు అధ్యక్షునిగా నియమించేందుకు పార్టీ అధిష్టానానికి సిపారస్సు చేసినట్లు సమాచారం.ఇది ఇలా ఉండగా రాజకీయ ప్రాధాన్యత కలిగి తన తండ్రి హయాం నుంచి 40 సంవత్సరాలుగా తెలుగు దేశం పార్టీకి సేవ చేస్తున్న సుగవాసి ప్రసాద్ బాబుకు సముచ్చిత స్థానం కల్పించాలని పలువురు మేథావులు కోరుతున్నారు.

మిగతా 2లో

# యూజీసీకి దొంగ లెక్కలు

**- కాకి లెక్కల కహానీ చెప్పిన "అన్నమాచార్య" యూనివర్సిటీ**

**- రెండేళ్ల రికార్డులు మాయం**

**- ఆడిట్ తోనూ ఆటలు**

అన్నమాచార్య యూనివర్సిటీ యూజీసీ గుర్తింపు కోసం పంపిన నివేదికలో మూడు సంవత్సరాల ఆడిట్ రికార్డులు సమర్పించక పోవడం, ఆస్తుల విలువలను నష్టాల్లో చూపిం చడం, ఆడిటర్ ధృవీకరణ లేకపోవడం, ట్రస్ట్ మరియు యూనివర్సిటీ ఖాతాలను కలిపి చూపించడం వంటి అంశాలు అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ విశ్వసనీయతను ప్రశ్నార్థకంగా మార్చేశాయి. ట్రస్టు ఆస్తులకే కాదు, ఆడిట్ పత్రాలకూ విశ్వసనీయత లేదని ఈ అసమగ్ర లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్**

**ఆడిట్‌లో మోసాలు**

ప్రైవేట్ యూనివర్సిటీ గుర్తింపు కోసం యూజీసీకి సమర్పించిన అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతిపాదన నివేదికలోని అనుబంధం – 7లో 318 నుంచి 323 పేజీల మధ్య ఉన్న ఆడిట్ స్టేట్‌మెంట్ పూర్తిగా అనుమానాస్పద లెక్కలతో నింపబడింది. యూజీసీ (యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్) నిబంధనల ప్రకారం ప్రైవేట్ యూనివర్సిటీ దరఖాస్తులో గత మూడు సంవత్సరాల పూర్తి ఆడిట్ రికార్డులు తప్పనిసరిగా సమర్పించాలి. కానీ అన్నమాచార్య ట్రస్ట్ కేవలం 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లెక్కలు మాత్రమే పంపింది. అది కూడా పూర్తి స్థాయి రికార్డులు కాకుండా కేవలం సారాంశం మాత్రమే. విద్యార్థుల ఫీజులు, ప్రభుత్వ గ్రాంట్లు, విరాళాలు, పరిశోధన నిధులు వంటి కీలకమైన లెక్కలు ఎక్కడా చూపలేదు.

**ఆస్తుల విలువ మైనస్‌లో**

ఆడిట్లో ఆస్తుల లెక్కలు పూర్తిగా అస్పష్టంగా ఉండటమే కాకుండా యూజీసీ ఫారమ్ –3లో ఉన్న మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉన్నాయి. యూనివర్సిటీకి చెందిన భూములు, భవనాలు, పరిశోధన ప్రయోగశాల పరికరాలు, హాస్టల్ సౌకర్యాల మార్కెట్ విలువ చూపాల్సిన

మిగతా 2లో

## విద్యాలయాలు విద్యార్థుల
# భవిష్యత్‌కు పునాదులు

**-ప్రతి గురువు ఒక లైబ్రరీ లాంటి వారు**

**-రాజు విద్యా సంస్థలు విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా**

**-ఘనంగా రాజు విద్యాసంస్థల సిబ్బంది ఆత్మీయ సమావేశం**

**-ఆత్మీయ సమావేశం లో గురువులకు దిశా నిర్దేశం చేసిన చమర్తి జగన్ మోహన్ రాజు**

**-అధినేతను ఘనంగా సన్మానించి సిబ్బంది**



**రాయచోటి,మేజర్ న్యూస్:** విద్యాలయాలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులుగా ఉపయోగపడతాయని, ప్రతి గురువు ఒక లైబ్రరీలాగా విద్యార్థులకు ఉపయోగపడతారనీ, అందుకే ప్రతి విద్యార్థి గురువులను గౌరవించాలని రాజు విద్యాసంస్థల అధినేత,రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలియజేశారు. ఆదివారం రాయచోటలో రాజు విద్యాసంస్థల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజు విద్యాసంస్థలతో తమకున్న అనుబంధాన్ని, ఆత్మీయతను, యాజమాన్యం అందిస్తున్న సహకారాన్ని, రాజు విద్యాసంస్థల్లో విద్యార్థులు సాధిస్తున్న విజయాల గురించి తమ అనుభూతులను పంచుతున్నారు. అనంతరం రాజు విద్యాసంస్థల అధినేత చమర్తి జగన్ మోహన్ రాజు



మిగతా 3లో

# యూజీసీకి దొంగ లెక్కలు

**(మొదటి పేజీ తరువాయి)** చోట ఆస్తుల విలువను నష్టాల్లో చూపించడం ఆర్థిక పత్రాలలో పెద్ద మోసం చేస్తున్నట్టు స్పష్టంగా సూచిస్తోంది. భూములు, నిర్మాణాలు వంటి వాటి విలువ అంచనాల వివరాలను పూర్తిగా మినహాయించి నష్టాలను చూపించడం యూజీసీని తప్పుదారి పట్టించడానికి ఉద్దేశపూర్వకంగా చేసిన ఆర్థిక మోసం. నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ (ఎన్ఎఫ్ఆర్ఏ) నియమాల ప్రకారం ఆస్తుల విలువలను నష్టాల్లో చూపించడం తప్పుడు ఆడిట్‌గా పరిగణించబడుతుంది. ఇది ట్రస్టుతో పాటు ఆడిటర్‌ను కూడా చట్టపరంగా శిక్షార్హులుగా నిలబెడుతుంది.

## ఆడిట్ పత్రాలు చెల్లవు

ఆడిటెడ్ స్టేట్‌మెంట్ చార్టర్డ్ అకౌంటెంట్ ధృవీకరించినట్టుగా కనిపించినా చట్టపరంగా ఇది పూర్తిగా చెల్లదు. ఎందుకంటే ఎం.పాలశంకరం అనే పేరు, సంతకం, "శంకరం %డ% అసోసియేట్స్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్" అనే సీలు మాత్రమే ఉన్నాయి. సభ్యత్వ నంబర్, సంస్థ రిజిస్ట్రేషన్ నంబర్, యూడీఐఎన్ (చార్టర్డ్ అకౌంటెంట్లకు ఇచ్చే ప్రత్యేక గుర్తింపు నంబర్) వంటి వివరాలు ఇవ్వలేదు. అదేవిధంగా ఆడిట్ సరైనదని ధృవీకరించే సర్టిఫికేట్ లెటర్ కూడా జత చేయలేదు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) మార్గదర్శకాల ప్రకారం యూడీఐఎన్ లేకుండా ఉన్న ఆడిట్ పత్రాలు చెల్లవు. ఎన్ఎఫ్ఆర్ఏ నియమాల ప్రకారం ఆస్తుల లెక్కల్లో ఇలాంటి నష్టాలు చూపే ఎంట్రీలు వృత్తిపరమైన దుష్ప్రవర్తనగా పరిగణించబడతాయి.

## ఆడిటర్ కెరీరుకే మచ్చ

యూజీసీ నిబంధనల ప్రకారం ప్రైవేట్ యూనివర్సిటీ దరఖాస్తులో గత మూడు సంవత్సరాల పూర్తి ఆడిటెడ్ రికార్డులు, బ్యాలెన్స్ షీట్, రసీదులు, చెల్లింపులు, ఆస్తుల విలువలు తప్పనిసరిగా చూపాలి. యూజీసీ ఫారమ్-3 ప్రకారం ఆస్తుల విలువలు సక్రమంగా చూపించాలి. అలాగే చార్టర్డ్ అకౌంటెంట్ ధృవీకరణ పత్రం కూడా జత చేయాలి. ఈ నియమాలేవీ పాటించకుండా ఈ రికార్డుల్లో సంతకాలు చేసిన ఆడిటర్‌పై చట్టపరమైన చర్యలు తప్పవు.

చార్టర్డ్ అకౌంటెంట్స్ చట్టం - 1949లోని 22వ అధికరణ ప్రకారం అసంపూర్ణ లేదా తప్పుడు ధృవీకరణ ఇచ్చిన ఆడిటర్ వృత్తిపరమైన దుష్ప్రవర్తన కిందకు వస్తాడు. అదే చట్టంలోని 24వ అధికరణ ప్రకారం ఐసీఏఐ ద్వారా ఆడిటర్ సభ్యత్వాన్ని రద్దు చేయవచ్చు లేదా తాత్కాలికంగా సస్పెండ్ చేయవచ్చు. కంపెనీలు చట్టం - 2013లోని 132వ అధికరణ ప్రకారం ఇది ఎన్ఎఫ్ఆర్ఏ పరిధిలోకి వస్తుంది. తప్పుడు ఆడిట్ నివేదికలపై ఐదు లక్షల నుంచి ఇరవై ఐదు లక్షల వరకు జరిమానా విధించవచ్చు. అంతేకాకుండా ఐదు సంవత్సరాల వరకు ప్రాక్టీస్ చేయడంపై నిషేధం విధించే అధికారం కూడా ఎన్ఎఫ్ఆర్ఏకే ఉంది. ఐపీసీ సెక్షన్లు 177, 420 ప్రకారం నష్టాల్లో ఆస్తుల విలువలు చూపి తప్పుడు ధృవీకరణ ఇచ్చిన ఆడిటర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయవచ్చు.



## చిన్న పొరపాట్లు కాదు!

యూజీసీ గుర్తింపు కోసం సమర్పించిన అన్నమాచార్య ట్రస్ట్ నివేదికలో ఉన్న ఈ లోపాలు చిన్నపాటి పొర పాట్లుకావు. ఉద్దేశ పూర్వకంగా చేసిన ఆర్థిక మోసాల కిందకు వస్తాయి. ఈ అవకతవకలు అన్నమాచార్య ట్రస్ట్‌కి ప్రైవేట్ యూనివర్సిటీ హోదా దాదాపు అసాధ్యమని సూచిస్తున్నాయి. ఇదే సాక్ష్యాలతో యూజీసీ, ఐసీఏ, ఎన్ఎఫ్ఆర్ఏ స్థాయిలో విచారణ మొదలైతే ఈ ఆడిటర్‌తో పాటు ట్రస్ట్‌పై కూడా కఠిన చర్యలు తప్పవు.

**బి కానాల ఖగేశ్వర్ రెడ్డి, న్యాయవాది**

# జిల్లాకు కొత్త సారధి ఎవ్వరు...?

## అందరికి అన్నగా సుపరిచితుడు ప్రసాద్ బాబు...

ప్రసాద్ బాబు రాజకీయ ప్రస్థానానికి కొస్తే యంగ్ డైనమిక్ లీడర్ సుగవాసి పాలకొండ్రాయుడు తనయుడు సుగవాసి ప్రసాద్ బాబు. గత 40 సంవత్సరాలుగా సుగవాసి కుటుంబం తెలుగు దేశం పార్టీలో ఉండి పార్టీకి సేవ చేస్తూ వస్తున్నారు. మొదటి నుంచి ప్రసాద్ బాబు తండ్రితో పాటు రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ పట్టణంలో తనకంటూ ఓ క్యాడర్ ను తయారు చేసి టిడిపి అభివృద్ధికి కృషి చేస్తూ వస్తున్నారు. 2014 జరిగిన ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోయిన టిడిపి అభ్యర్థి గెలుపునకు శాయ శక్తుల కృషి చేశారు. అనంతరం 2019 ఎన్నికల్లో కూడా ప్రసాద్ బాబుకు టిక్కెట్ రాలేదు. టిడిపి అధికారంలోకి వస్తే సముచ్చిత స్థానం కల్పిస్తామని అప్పట్లో చంద్రబాబు చెప్పినట్లు సమాచారం. కానీ ప్రభుత్వం అధికారంలోకి రాలేదు. మళ్ళీ 2024 ఎన్నికల్లో అయిన టిక్కెట్ ఇస్తారని పలు సార్లు చంద్రబాబు నాయుడును ప్రదేయ పడిన ఫలితం లేకుండా పోయింది. తెలుగు దేశం పార్టీ అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని బాబు ఆదేశించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఖచ్చితంగా సముచ్చిత స్థానం కల్పిస్తానని హామీ ఇవ్వడంతో రాంప్రసాద్ రెడ్డి గెలుపునకు తండ్రి పాలకొండ్రాయుడు, తనయుడు ప్రసాద్ బాబులు కృషి చేశారు. సుదీర్ఘకాలంగా టిడిపి పార్టీని నమ్ముకుని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న సుగవాసి ప్రసాద్ బాబుకు సముచిత స్థానం కల్పిస్తారని రాయచోటి ప్రజలు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు.

## అధ్యక్ష రేసులో ముస్తాక్ హుస్సేన్....

ఎన్నో ఇబ్బందులు ఎదురైన చిన్నతనం నుంచి పేదలు అంటే గౌరవం, పేద ప్రజలకు తన వంతు సహాయం చేయడం, తండ్రి డాక్టర్ దాదా సాహెబ్ అడుగు జాడల్లో నడవడం, పేద ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనే ఆయనను రాజకీయం వైపు మళ్లించి 2005లో టిడిపి పార్టీలో క్రియాశీలకంగా చేసింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీల మన్ననలు పొందిన నాయకుడు, టీడీపీ పార్టీనే నా జీవితం అని, ఏన్నో అవమానాలు ఎదురైన పార్టీని నమ్ముకుని పార్టీ ఆదేశాల మేరకు అనునిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన వ్యక్తి మహమ్మద్ ముస్తాక్ హుస్సేన్. ప్రస్తుతం తెలుగు దేశం పార్టీలో రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. గతంలో ముస్తాక్ హుస్సేన్ 2014లో టిడిపి జిల్లా సెక్రటరీ గా కూడా పనిచేశారు. అంతేకాకుండా జిల్లా టిడిపి సమన్వయ కమిటీ మెంబరుగా కూడా పనిచేశారు. మొన్న జరిగిన ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికల్లో ముస్తాక్ హుస్సేన్ టిడిపి నాయకులతో కలసి ప్రతి రోజు వార్డు వార్డు కలియ తిరుగుతూ ప్రజలను కలుస్తూ తెలుగు దేశం పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ జడ్పీటిసి అభ్యర్థి గెలుపునకు ఎంతోగానో కృషి చేశారు. అదే విధంగా నెల్లూరు రూరల్ ఎన్నికల్లో ఎన్నికల అబ్జర్వర్ గా కూడా పనిచేసి టిడిపి అభ్యర్థుల గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేశారు. ఇకపోతే ముస్టాక్ హుస్సేన్ తండ్రి దాదా సాహెబ్ 1985 లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం ప్రభుత్వం ఉర్దూ అకాడమి చైర్మన్ పదవి ఇచ్చి క్యాబినేట్ హోదా కల్పించింది. అదే విధంగా హాజ్ కమిటీ మెంబరుగా కూడా పనిచేశారు. 2025లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గెలుపు కోసం ముస్తాక్ హుస్సేన్ తనవంతుగా కృషి చేశారని చెప్పవచ్చును. మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి చేదుడు వాదోడుగా ఉంటూ ఆయన గెలుపు కోసం నిరంతరం పనిచేశారు. అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్ష పదవి రేసులో ఉన్న మహమ్మద్ ముస్తాక్ హుస్సేన్ కు అన్నమయ్య జిల్లా ప్రజలు ఆశీస్సులు, టీడీపీ నాయకుల ఆశీస్సులతో టిడిపి అధిష్టానం ముస్తాక్ హుస్సేక్ కు సముచ్చిత స్థానం కల్పించాలని జిల్లా ప్రజలు, నాయకులు కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అధ్యక్ష రేసులో బోనమల ఖాదర్ వలి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, యువ నాయకుడు, ప్రజల మన్ననలు పొందిన నాయకుడు, టీడీపీ పార్టీకి తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పని చేసిన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ మైనార్టీ నేత, పలుకు బడి ఉన్న నేత బోనమల ఖాదర్ వలి బీటెక్ చదివి పేదలకు సహాయం చేయాలనే తపనతో 2004లో రాజ కీయ రంగ ప్రవేశం చేసి అందరి మన్ననలు పొందారు. కడప జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ గా పనిచేశారు. అదే విధంగా 2009లో వక్స్ బోర్డు వైస్ ప్రెసిడెంట్ గా పనిచేశారు. అనంతరం 2017 నుంచి టిడిపి పార్టీ రాయచోటి పట్టణ అధ్యక్షులుగా పని చేస్తున్నారు. రాయచోటి పట్టణంలో టిడిపి పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ముందుకు వెళ్లుతున్నారు. 2025 ఎన్నికల్లో రాంప్రసాద్ రెడ్డి గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేశారు. తనకు అప్పజెప్పిన అన్ని వార్డులలో కలియ తిరుగుతూ రాంప్రసాద్ రెడ్డి గెలుపునకు విశేషంగా కృషి చేశారు. రాముని దగ్గర బంటులాగా ఉంటూ అన్న చెప్పినదే వేదంగా భావించి పార్టీ అభివృద్ధి కి పాటు పడుతున్నారు. అంతే కాకుండా మొన్న జరిగిన ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికల్లో బోనమల ఖాదర్ వలి తన అనుచరులతో ప్రతి రోజు ప్రజలను కలుస్తూ తెలుగు దేశం పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ జడ్పీటిసి అభ్యర్థి గెలుపునకు ఎంతోగానో కృషి చేశారు. ఒంటిమిట్టలో తిష్టవేసి మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలు పాటిస్తూ జడ్పీటిసి అభ్యర్థి గెలుపులో కీలక పాత్ర పోషించారని చెప్పవచ్చును. అదే విధంగా 2021లో మున్సిపల్ మూడు కౌన్సిల్ వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో వైసిపి నాయకులు పోలీసులతో కుమ్మకై చాలా ఇబ్బందులకు గురి చేశారు. అయినప్పటికీ ఎవ్వరికి భయపడకుండా ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన లొంగకుండా ఎన్నికలు నిర్వహించారు. చివరకు మూడు వార్డులను కోల్పోవాల్సి వచ్చింది. అప్పట్లోనే ఈ వ్యవహారం చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్లినది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సముచ్చిత స్థానం కల్పిస్తానని అప్పట్లో చెప్పినట్లు సమాచారం. అపదలో ఉన్న వారికి నేనున్నా అంటూ సహాయం చేసే గుణం గల వ్యక్తి బోనమల ఖాదర్ వలి. ఈ నాయకునిపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని చెప్పవచ్చును. అదేవిధంగా సీఎం చంద్రబాబు నాయుడు ఏ విధంగా సముచిత స్థానం కల్పిస్తారు వేచి చూద్దాం.

## రేసులో పంతగాని నరసింహ ప్రసాద్

రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షుని రేసులో టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ కూడా ఉన్నారు. ఈయన మామ మాజీ చిత్తూరు ఎంపీ కావడం, రాష్ట్ర వ్యాప్తంగా ఈయనకు ప్రత్యేక గుర్తింపు ఉండడం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అందరికంటే ఎక్కువగా వైఎస్ఆర్సిపి పై పోరాటం చేయడం, నామినేటెడ్ పోస్టులలో సరైన గౌరవం దక్కకపోవడం, అయినా పార్టీ కోసం నిరంతరం శ్రమించడం, అందరికీ సుపరిచితుడు, అందరి నాయకులకు కావలసిన వాడు కావడం, అన్నిటికంటే ఈయన అన్నమయ్య జిల్లా వాసి కావడం, చంద్రబాబు కుటుంబానికి అత్యంత సన్నిహితుడు కావడం తో పంతగాని నరసింహ ప్రసాద్ కూడా రేసులో ఉన్నట్టు సమాచారం. 2019లో రైల్వే కోడూరు నియోజకవర్గంలో పోటీ చేసి ఓడిపోవడం, దళితులలో మంచి పట్టు ఉండడం, అలాగే పార్టీ కార్యక్రమాలపై, పార్టీ విధివిధానాలపై అవగాహన ఉండడం తో దళిత సామాజిక వర్గం నుండి పంతగాని పేరు పరిశీలించాలని కోరుతున్నట్లు సమాచారం.

## క్షత్రియ సామాజిక వర్గం నుండి చమర్తి సురేష్ రాజు

రాజంపేట పార్లమెంట్ అధ్యక్ష పదవి కోసం క్షత్రియ సామాజిక వర్గం నుండి రాజంపేట ఆకేపాడు కు చెందిన మదనపల్లి టీడీపీ సమన్వయకర్త, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చమర్తి సురేష్ రాజు కూడా ఆశావహులా జాబితాలో ఉన్నారు. పార్టీకి కష్టపడి పని చేస్తుండడం, పార్టీకి నమ్మకు దగ్గ వ్యక్తిగా ఉండడం, యువకుడు కావడం, ఎటువంటి వివాదాలు లేకపోవడం, జిల్లాలోని చాలామంది నాయకుల మద్దతు ఉండడంతో సురేష్ రాజు కూడా రేసులో ఉన్నట్టు సమాచారం. అధిష్టానం నిజమైన కార్యకర్తలకు నాయకులకు అవకాశం కల్పించాలని ఉద్దేశంతో ఆలోచిస్తున్న సమయంలో సురేష్ రాజు ఆశా వహుల జాబితాలో ఉన్నారు.

## రేసులో శంకర్ యాదవ్

రాజంపేట పార్లమెంట్ అధ్యక్ష రేసులో బీసీ కోటా నుండి తంబళ్లపల్లె కి చెందిన శంకర్ యాదవ్ లు కూడా అధ్యక్ష పదవి ఆశిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే బీసీలకు టిడిపి పెద్దపీట వేస్తున్న పరిస్థితుల్లో రాజంపేట పార్లమెంట్ అధ్యక్ష స్థానం బీసీలకు ఇవ్వాలని వీరు మద్దతు కూడా కడుతున్నారు. అలాగే ఇంకా చాలామంది జిల్లా అధ్యక్ష పదవి రేసులో సోమవారం నాడు తమ అదృష్టాన్ని, మద్దతును, బలాన్ని, బలగాన్ని కమిటీ ముందు చూపించి, తమ అర్హతలను, తాము పార్టీకి చేసిన సేవలను కమిటీ పెద్దలకు తెలియజేసి అధ్యక్ష రేసులో తమ పేరు పరిశీలించాలని కోరేందుకు సిద్ధమయ్యారు. మొత్తానికి జిల్లా అధ్యక్ష పదవి కోసం చాలామంది నాయకులు ఆశపడుతున్నారని, అయితే అధిష్టానం ఆదేశాలు, జిల్లా అవసరాలు, సామాజిక వర్గం, వారి పనితీరు, జిల్లాలో ఇతర నియోజకవర్గ నాయకుల అభిప్రాయాలు తీసుకుని ఎవరికి పట్టం కడతారో వేచి చూడాలి.

# భక్తిశ్రద్ధల నడుమ శ్రావణమాసపు చివరి శనివారం

### - విశ్రాంత డీఎస్పీ సుకుమార్ బాబుచే భక్తులకు ప్రసాదం పంపిణీ



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చివరి శ్రావణ శనివారం భక్తిశ్రద్ధల నడుమ జరిగింది. ఇందులో భాగంగా అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు తిరుమల శ్రీవారిని దర్శించుకుని ప్రీతిపాత్రమైన లడ్డు,వడ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేసి స్వామివారిపై తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ శ్రావణమాసం ఎంతో పవిత్రమైందన్నారు. శ్రావణమాసంలో ప్రతి శనివారం శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు. ఇకపోతే పట్టణంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి ఏడాది శ్రావణమాసం నందు విశేషమైన పూజలు నిర్వహిస్తారన్నారు. ఈ ఏడాది సైతం ఆలయ పరిసరాలను అద్భుతంగా అలంకరించారన్నారు. మెరుగైన సౌకర్యాలతో ఆలయ కమిటీ భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారని ప్రశంసించారు. ఆ కలియుగ దైవం శ్రీవారి కృపాకటాక్షాలతో ప్రజలంతా ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

# వలిమా ఫంక్షన్కు హాజరైన వైసీపీ నాయకులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లి: ఈరోజు మధ్యాహ్నం వైకోట గ్రామం నందు వైయస్సార్సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు మౌలా ఆహ్వాన మేరకు తమ్ముడు వలిమా ఫంక్షన్కు హాజరైన వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, మండల కన్వీనర్లు, సాయి కిషోర్ రెడ్డి, చెవ్వు శ్రీనివాసులురెడ్డి, కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, సర్పంచ్ ఈశ్వరయ్య,గిరి ల్,దుర్గా నాగేంద్ర, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు భరత్ కుమార్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు అన్వర్ భాష,వైయస్సార్సీపీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు, కృష్ణారెడ్డి,దేశయ్య, వైయస్ కరిముల్లా, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# సుర్వరాజు జయరామరాజు మనవరాలి పుట్టినరోజులో పాల్గొన్న ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం, సూర్వరాజు పల్లికి చెందిన జయరామరాజు,సూర్వరాజు సుబ్బరాజు ఆహ్వానం మేరకు మనవరాలి హేమాశ్రీ పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి నాయుకులు పాల్కొన్నారు.







# ముక్కా రూపానంద రెడ్డికి ఘనస్వాగతం పలికిన నందలూరు సుబ్రహ్మణ్యం రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలంలోని బొజ్జవారిపల్లి పంచాయతీ,దాదివారిపల్లి గ్రామం నందు నిర్వహించిన విశేషమైన కార్యక్రమంలో 150 కు పైగా వైఎస్సార్సీపీ మద్దతుదారు కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుని టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమం రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు ముక్కా రూపానంద రెడ్డికి గజమాలవేసి ఘనంగా స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు పార్టీలోకి చేరిన వారికి పసుపు కండువా కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజలు వైఎస్సార్సీపీ పాలనపై విసుగెత్తి, అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ వైపు



ఆకర్షితులవుతున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా, ప్రజల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీనే సరైన వేదికగా గుర్తించి భారీగా ప్రజలు చేరిక అవుతున్నారని.. రాబోయే రోజుల్లో మరెందరో వైసీపీ ను వీడి టీడీపీ లోకి చేరే అవకాశం ఉందని" ఆయన అన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించినలిముక్కా రూపానంద రెడ్డికి జనం అడుగడుగునా ఘనస్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. సుబ్రమణ్యం రెడ్డి అలియాస్ చిట్టి ఆధ్వర్యంలో నందలూరు శ్రీనివాసులరెడ్డి ,సింగమాల వెంకట్ రెడ్డి, సింగమాల రామసుబ్బారెడ్డి, సింగమాల సుబ్రహ్మణ్యం రెడ్డి. చిన్నపోలు జయరామిరెడ్డి ,నందలూరు నరసింహ రెడ్డి , నందలూరు సుబ్రమణ్యం రెడ్డి , నందలూరు సుబ్బరామిరెడ్డి గారు, నందలూరు వెంకటసుబ్బరెడ్డి , నందలూరు వెంకట రెడ్డి , నంద్యాల వెంకట రెడ్డి , దేశీ నరసింహ రెడ్డి , నందలూరు రాజమోహన్ రెడ్డి ,నందలూరు సుమంత్ రెడ్డి మరియు ఉప్పులేటి బాల . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.





## విద్యాలయాలు విద్యార్థుల భవిష్యత్‌కు పునాదులు

**(మొదటి పేజీ తరువాయి)**మాట్లాడుతూ విద్యాలయాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా పునాదులు వేస్తాయని, విద్యార్థులకు విద్య నేర్పే గురువు వారి భవిష్యత్తుకు బంగారు బాట వేస్తారని, అందుకే రాజు విద్యాసంస్థల్లో విద్యార్థుల ఉన్నతే లక్ష్యంగా బోధన ఉంటుందని, అలాగే విద్యాసంస్థల్లో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు లాంటివారని ఆయన తెలియజేశారు. మంచి బోధన క్రమశిక్షణ ఉన్నప్పుడే భవిష్యత్తు బంగారం మాయం అవుతుందని ఆయన తెలియజేశారు. అనంతరం రాజంపేట టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టినందున రాజు విద్యాసంస్థల సిబ్బంది అధినేతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజు విద్యాసంస్థల వ్యవస్థాపకులు సుబ్బరాజు, కరస్పాండెంట్ చమర్తి శోభా, ప్రిన్సిపల్ శంకర్ నారాయణ వంశీకృష్ణ రమణయ్య హెడ్మాస్టర్ సదాశివ గోపికృష్ణ ఆనంద్ రఘురామరాజు మోహన్ రెడ్డి రెడ్డప్ప అనిల్ లలిత ఉమా సెంట్రల్ అకాడమిక్ హెడ్ షెడ్యూల్ రాధమ్మ అనిత రాజు విద్యాసంస్థల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.





# సుండుపల్లిలో విజయవంతంగా మెగా రక్తదాన శిబిరం




**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రం పవర్ జిమ్ నందు సమాజసేవకుడు సయ్యద్ అహ్మద్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 30 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని నిర్వాహకుడు సయ్యద్ అహ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుండుపల్లి ఎమ్ఈఓ రవి నాయక్ గారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్క యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం వల్ల తమ ఆరోగ్యమే మెరుగు పరుచుకోవడమే కాకుండా ఇతరులకు ప్రాణదాతలుగా నిలవచ్చని ఆయన తెలిపారు. మరియు తను కూడా ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరి, భాను, సల్మాన్, బాబు, చందు, నేతాజీ,దర్బార్, బిట్టు, అబ్దుల్లా, ముక్తీయార్, కరీం, రియాజ్, ఫారుక్, ప్రసాద్, ఆఫ్తాబ్, రామాంజి, నాగార్జున, జిలాన్ మరియు దీపా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, నరేష్, అమ్ములు, జశ్వంత్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత,శారీరక ఉల్లాసం

– మదనపల్లె డిఎస్పీ మహేంద్ర వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** యోగాతో మానసిక ప్రశాంతత, శారీరక ఉల్లాసం లభిస్తుందని మదనపల్లె డిఎస్పీ మహేంద్ర పేర్కొన్నారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం డీఎస్పీ కార్యాలయం ఆవరణంలో డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు,కానిస్టేబుల్స్ యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పోలీసు సిబ్బంది అంతా ఒకచోట చేరి యోగాసనాలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మనం నిత్యం విధుల ఒత్తిడిలో ఉండడం వల్ల శారీరక,మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో యోగా మనకు ఒక గొప్ప పరిష్కారం చూపుతుందన్నారు. యోగా కేవలం శారీరక వ్యాయామం కాదని,అది మన మనసును ప్రశాంతంగా ఉంచి,ఏకాగ్రతను పెంచుతుందన్నారు. శరీరానికి బలాన్ని ఇచ్చి రోగనిరోధక శక్తిని పెంచుతాయన్నారు. ముఖ్యంగా ఒత్తిడిని తగ్గించి,మానసిక ప్రశాంతతనుఅందిస్తాయన్నారు. ఫిట్ఇండియాఉద్యమంలో భాగంగా ఆరోగ్యవంతమైన జీవన శైలిని అలవర్చుకునేందుకు ప్రతిరోజూ యోగా ఇతర వ్యాయామాలకొరకుకొంతసమయంకేటాయించాలన్నారు. అందుకోసం యోగాను మన దైనందిన జీవితంలో ఒక భాగం చేసుకొని ఆరోగ్యంగాఉండాలనిపిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోసీఐలు రఫీ, కళావెంకట్రమణ,డివిజన్ పరిధిలోని ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# కడపలో ఘన సత్కారం అందుకున్న గంగనపల్లి వెంకటరమణ



**నందలూరు,మేజర్‌న్యూస్ :** తెలుగు భాష సాహిత్యానికై కృషి చేస్తున్న నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ కడప సిపి బ్రౌన్ గ్రంథాలయంలో ఆదివారం ఘన సత్కారం అందుకున్నారు. ఈనెల 29న తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు (ఆర్‌యుపిపి) తెలుగు భాషా దినోత్సవ ముందస్తు వేడుకలను సి.పి. బ్రౌన్ సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించింది. ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి తెలుగులో నూటికి నూరు మార్కులు సంపాదించిన ఉపాధ్యాయులను ఈసందర్భంగాఆర్‌యుపిపిరాష్ట్రబాధ్యులుఘనంగా సత్కరించారు. పండిత పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు నిమ్మగడ్డ సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శిఎంరవిచంద్ర,రాష్ట్రబాధ్యులురమేష్, శివారెడ్డి, నరసింహారెడ్డి, పద్మనాభయ్య,జిల్లాఅధ్యక్షులుఖాదర్,వైయస్సార్‌కడప జిల్లా రచయితల సంఘంఅధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తదితరుల చేతుల మీదుగా ఆయన సన్మానం అందుకున్నారు. ఈ సందర్భంగా శాలువా, పూలమాల, జ్ఞాపికలతో వారు గంగనపల్లి వెంకటరమణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పండిత పరిషత్తు నాయకులు, తెలుగు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏపీ డీఎస్సీ-2025లో సత్తాచాటిన మాజీ సైనికుడు

ఎస్.ఏ ఫిజిక్స్‌లో 9,మ్యాథ్స్‌లో 34వ ర్యాంకు సాధించిన రవీంద్ర




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** సైనికుడిగా భారతదేశ ప్రజల కోసం 16 సంవత్సరాలు పనిచేశారు. దేశ సరిహద్దులో రాత్రింబవుళ్ళ కాపలా కాసి ప్రజల ప్రాణాలకు అడ్డుగా నిలిచారు. సైనికుడిగా సేవలు అందించి పదవీ విరమణ పొంది స్వగ్రామానికి చేరుకున్నారు. అయినా తాను ఖాళీగా ఉండకూడదన్న దృఢ సంకల్పంతో తిరిగి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వం టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. అంతకుముందే బీఈడీ పూర్తి చేసినరవీంద్రఎలాగైనాఉపాధ్యాయుడుకావాలని నిర్ణయించుకున్నారు. తిరుపతి శ్రీ ప్రజ్ఞ డీఎస్సీ స్టడీ సర్కిల్ నందు శిక్షణ తీసుకున్నారు. డీఎస్సీ పరీక్షలో తన సత్తాఏమిటో చూపించారు. శుక్రవారం రాత్రి వెలువడిన ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించి ఉపాధ్యాయుడిగా నియమితులయ్యారు. ఎస్జీటీలో 84.11 (114,వ ర్యాంకు )ఎస్ఏ మ్యాథ్స్‌లో 73.32 (34వ ర్యాంకు) ఎస్ఏ ఫిజిక్స్ సైన్స్‌లో 72.76 ( 9వ ర్యాంకు) టీజీటి మ్యాథ్స్ లో 62. 59 (183వ ర్యాంకు),టీజీటీ సైన్స్‌లో 64.74(88వ ర్యాంకు ),ఇంగ్లీష్ ప్రొఫెసెన్సీలో80.75మార్కుసాధించారు. మంచి మార్కులతో ర్యాంకులు సాధించిన రవీంద్రఏపీడీఎస్సీ -2025 ఉపాధ్యాయుడిగా నియమితుల య్యారు. ఇతనిసతీమణిరమాభార్గవిరామసముద్రం మండలం, ఆర్.కమతంపల్లి పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తోంది. టీచరుగా నియమితులైన రవీంద్రను కుటుంబ సభ్యులు,స్నేహితులు,శ్రీ ప్రజ్ఞ స్టడీ సర్కిల్ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజుకు ఘన సన్మానం

మండల బీసీ నాయకులు పుత్తా బాబు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జిగా నియమితులైన చమర్తి జగన్మోహన్ రాజుకు ఆదివారం ఉదయం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సిద్ధవటం మండలంకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పుత్త బాబు, ఇటీవల రాజంపేట ఇన్చార్జిగా నియమితులైన చమర్తి జగన్మోహన్ రాజును ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపుమోహన్‌రెడ్డి,ఉప్పరపల్లి గ్రామ పంచాయతీటిడిపి నాయకులు పుత్తా విజయ్, పుత్తాసుధాకర్,గడ్డం శివరామకృష్ణయ్య, పోలచల్ల వెంకటసుబ్బయ్య, తదితరులు సన్మాన కార్యక్రమంలోపాల్గొనడం జరిగింది అన్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదానం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మండిపల్లి హరితమ్మ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఆదివారం నాడు షేక్.శేషి జాబీర్ ఆర్థిక సహాయంతొా పట్టణంలోని గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమంనిర్వహించడంజరిగిందని అధ్యక్షులు పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం దాతషేక్.శేషి జాబీర్ మాట్లాడుతు రాష్ట్రమంత్రిమండిపల్లిరాంప్రసాద్‌రెడ్డి, మండిపల్లిహరితమ్మదంపతులపెళ్లిరోజు సందర్భంగాప్రజలకునావంతుసేవ చేయాలనే ఉద్దేశంతోనే రాయచోటి పట్టణంలో గుడిసెలలో నివసించేపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్‌లయన్ షేక్. మహమ్మద్, మాజీ అధ్యక్షులు లయన్ పి. శివారెడ్డి,లయన్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# రేపు మట్టి గణపతి బొమ్మలు పంపిణీ




**రాజంపేట,మేజర్‌న్యూస్ :** వినాయకచవితిపర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని సాయి నగర్ కు చెందిన సుంకర సుబ్బరాయుడు వారి కుటుంబ సభ్యులు, మన్నూరుకు చెందిన గంగనపల్లి వెంకటరమణ, హైమావతి దంపతులు మంగళవారం ఉదయం 10 గంటలకు మట్టి గణపతి బొమ్మలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఆర్టీసీ బస్టాండ్ పక్కన గల సాయిబాబాగుడివద్దసుంకర సుబ్బరాయుడు, మన్నూరు మెయిన్ రోడ్డు రామాలయం వద్ద గంగనపల్లివెంకటరమణదంపతులు పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మట్టి గణపతి బొమ్మలను ఉచితంగా పంచిపెట్టను న్నారు. ఈ మేరకు వారు ఆదివారం విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుట కేవలం ఒక వ్యక్తి ధర్మమే కాదని, అది కుటుంబ, సమాజధర్మం కూడాఅనిపేర్కొన్నారు. మట్టిగణపతులే మహాగణపతులనివాటివల్లపర్యావరణం కలుషితం కాదని, మట్టి గణపతుల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావడం కోసమై తాము గత కొన్నేళ్ళుగా ఉచిత మట్టి గణపతి బొమ్మలను పంపిణీ చేస్తున్నామని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థుల్లో దేశభక్తిని నింపుతున్న శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత

– వన్ టౌన్ సిఐ మహమ్మద్ రఫీ ప్రశంసలు – ఘనంగా లిటిల్ సోల్జర్స్ – 2025 అవార్డుల ప్రదానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక సొసైటీ కాలనీ నందు గల శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ కుమార్ విద్యార్థుల్లో దేశభక్తిని నింపుతున్న తీరు ప్రశంసనీయమని మదనపల్లి వన్ టౌన్ సిఐ మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులకు దేశభక్తి అంశంపై నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లిటిల్ సోల్జర్స్ మదనపల్లె -2025 అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఆదివారం అజయ్ కుమార్ ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వన్ టౌన్ సిఐ మహమ్మద్ రఫీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన భాష్యం పాఠశాల 7వ తరగతి విద్యార్థిని టి. మోక్షితకు రూ. 5 వేలు నగదు బహుమతితోపాటు మెమెంటో ,ప్రశంసా పత్రం అందజేశారు. లిటిల్ స్మార్ట్ కిడ్స్ విభాగంలో పి. చిత్రణ్య మరియు వి.వైష్ణవిలకు రూ. 500 నగదు బహుమతి, మెమెంటో,ప్రశంసా పత్రం,గిఫ్ట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే దేశభక్తి,జాతీయ భావాలను పెంపొందించుకోవాలన్నారు. అదేవిధంగా శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ కుమార్ ప్రతి ఏడాది స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు దేశభక్తి ఆవశ్యకతను తెలియజేసి వారిలో స్ఫూర్తి నిం పుతున్నారని కొనియాడారు. అనంతరం అజయ్ కుమార్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన సమరయోధులను, సరిహద్దుల్లో విదేశీ దాడుల నుండి భారతదేశాన్ని రక్షిస్తున్నసైనికులను గౌరవించా లన్నారు. వారిని స్ఫూర్తిగా



తీసుకొని సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని,తద్వారా దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా మదనపల్లె ఇన్ఫో వారి సహకారంతో ఆగష్ట్ 12న దేశభక్తిపై అంశాలపై ఆన్ లైన్ పోటీలు నిర్వహించామన్నారు. ఇందులో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లిటిల్ సోల్జర్స్ మదనపల్లె -2025 అవార్డులను అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో దేశభక్తిపై మరిన్ని పోటీలు నిర్వహించి భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల ఆవశ్యకతనువిద్యార్థులకు తెలియ జేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికికృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో ఆదివిష్ణు, మదనపల్లె ఇన్ఫో బృందం పాల్గొన్నారు.

# రాయుడు కాలనీలో ఉచిత వైద్య శిబిరం

– ప్రజలకు ఉచితంగా వైద్యం నిర్వహించడం ఎంతో సంతృప్తినిచ్చింది – ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన – రాయుడు కాలని టిడిపి నాయకులు రంజిత్ రాయల్




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సతీమణి హరితమ్మ ల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని టిడిపి నేత మడితాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నాడు అపర్ణ హాస్పిటల్ వారిచే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు రాయుడు కాలిని టిడిపి నాయకులు రంజిత్ రాయల్ పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని టిడిపి నేత మడితాటి శ్రీనివాసులు రెడ్డి ప్రారంభించారు. సుమారు 200 మంది ఈ శిబిరానికి హాజరయ్యారు. ఈ శిబిరంలో బీపీ,షుగర్,దగ్గు,జలుబు,జ్వరాలు,రక్తహీనత సంబంధిత వ్యాధులతో పాటు దీర్ఘకాలిక నొప్పులు మరియు అస్తమా ఇతర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి కావలసిన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని వైద్యురాలు అపర్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మడితాటి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని సేవా కార్యక్రమంలో భాగంగా రాయుడు కాలినీలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ప్రాంత ప్రజలందరు కూడా మధ్యతరగతికి చెందిన వారని,రెక్కాడితే డొక్కాడని పరిస్థితిలో ఉన్నవారికి ఈ వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని అపర్ణ ఆసుపత్రి వారిని కోరగా సానుకూలంగా స్పందించిన వైద్యులు అపర్ణ,సుజిత కుమార్ రెడ్డి వారి సిబ్బంది సూచించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగానే మందులు అందజేశారన్నారు. వారికి వారి సిబ్బందికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో రాయుడు కాలనీలో ప్రజలకు కావాల్సిన సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం తమకు ఎంతోగానో సంతృప్తినిచ్చిందని,భవిష్యత్తులో అపర్ణ హాస్పిటల్ తరపున మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యంగా ఉండాలంటే చిన్న పాటి ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడే వైద్యులను సంప్రదించి కావలసిన వైద్యాన్ని పొందినప్పుడే ఆరోగ్య సమస్యలు తీవ్రతరం కాకుండా ఉండేందుకు వీలుంటుందన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంత చేసిన ప్రతి ఒక్కరికి రంజిత్ రాయల్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.



# వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసులు అనుమతి తప్పనిసరి

డీజేలు వద్దు భజనలు ముద్దు – చిట్వేలు ఎస్సై జి నవీన్



**చిట్వేలి,మేజర్ న్యూస్ :** వినాయక చవితి ఈనెల 27వ తేదీ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలో 21 గ్రామపంచాయతీలో ఆయా గ్రామాలలో వినాయక మండపాలనుఏర్పాటుచేసుకునేందుకుపోలీసుల అనుమతి తప్పనిసరి అని చిట్వేలు ఎస్సై జి నవీన్, తెలిపారు. ఆదివారం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రులు వినాయక చవితి ఎంతో ముఖ్యమైనదని ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పోలీసుల నిర్బంధనలకు లో పడే వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. డీజేలు, అశ్లీల నృత్యాలు, మండపాల వద్ద సినిమా పాటలు, పార్టీ జెండా లు, ఉండకూడదన్నారు. వినాయక చవితి జరుపుకునే వారు ఆయా గ్రామాలలో విగ్రహాలను ఏర్పాటుచేసికమిటీసభ్యులుగాపోలీస్‌స్టేషన్లో అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయకూడదని సర్ద కాలుష్యం చేయరాదు అన్నారు. పర్యావరణానికిముప్పు లేకుండా మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వినాయక మండపాలు ఏర్పాటు చేస్తే వారిపై చట్టపరమైనచర్యలుతీసుకుంటామని హెచ్చరిం చారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. ఉన్నత స్థాయి అధికారులఆదేశాలమేరకుఈయొక్క నిబంధనలను పాటించాలనిమండపాలనిర్వహకులకుఎస్సై తెలియజేశారు.

# వైఎస్సార్ హార్టికల్చరల్ యూనివర్సిటీతో మిట్స్ అనుబంధ ఒప్పందం

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని డీమ్డ్ టు బీ యూనివర్సిటీ అయిన మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మరియు పశ్చిమ గోదావరి జిల్లాలోని వెంకటరామన్నగూడెంలోని డాక్టర్ వై. ఎస్. ఆర్ హార్టికల్చరల్ యూనివర్సిటీతో అనుబంధ ఒప్పందం కుదుర్చుకున్నట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ ఒప్పందం ద్వారా పరస్పర ప్రయోజనాల కోసం ఉమ్మడి ఆసక్తి ఉన్న రంగాలలో విద్య,పరిశోధన మరియు అభివృద్ధిలో అంతర్ – సంస్థాగత సహకారాన్ని పెంపొందించడానికి ఈ రెండు సంస్థలు మధ్య ఒక సాధారణ ఒప్పందాన్ని ఏర్పాటు చేయడం ఈ అవగాహన ఒప్పందం యొక్క ముఖ్య లక్ష్యమన్నారు. సాంకేతికత,వ్యవసాయం మరియు స్థిరమైన అభివృద్ధిలో పురోగతికి దోహదపడే పరస్పర ఆసక్తి ఉన్న రంగాలలో ఈ రెండు సంస్థల మధ్య అంతర్ – సంస్థాగత సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేయబడిందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం,రెండు సంస్థలు అనేక వినూత్న రంగాలలో సహకరిస్తాయి,వీటిలో ఉత్పత్తి అంచనా,క్షితిజ సమాంతర స్ప్రేయింగ్ మరియు పోషక పంపిణీ వంటి ఉద్యానవన అనువర్తనాల కోసం డ్రోన్ అనుకూలీకరణ,నీటి స్థాయిల ఆధారంగా పొలాలలో ఆటోమేటిక్ నీటి విడుదల కోసం సోలేనాయిడ్ వాల్వ్‌ల అభివృద్ధి,ఇమేజ్ ప్రాసెసింగ్–ఆధారిత కలుపు నిర్వహణ పరిష్కారాలు,మల్చింగ్ మరియు పండ్ల పూతలకు బయోడిగ్రేడబుల్ పదార్థాల వాడకం,సమర్థవంతమైన పంట నిర్వహణ కోసం నానో–ఆగ్రో ఇన్‌పుట్‌ల సంశ్లేషణ మరియు సమర్థవంతమైన వ్యవసాయ నిర్వహణ కోసం మొబైల్–ఆపరేటెడ్ గడ్డి కట్టర్లు వంటివి ఈ ఒప్పందంలో ముఖ్య అంశాలన్నారు. ఈ ఒప్పందం ద్వారా డ్రోన్‌లు (ఏఐ) మరియు ఐఓటి (ఐఓటీ) వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉద్యానవనం లో ఏకీకృ తం చేయడానికి వీలు కల్పి స్తుందని, తద్వారా రైతులకు ప్రయో జనం చేకూ రుతుందని ఆంధ్ర ప్రదేశ్‌లో ఉద్యానవన పంటల వాణిజ్యీకరణఉత్పాదకతపెంపునకు దో హద పడుతుందని ఆయన చెప్పారు. వ్యవసాయ సమాజానికి అత్యాధునిక పరిష్కారాలను అభివృద్ధి చేయా లనే దార్శనికతకు అనుగుణంగా,స్థిరమైన వ్యవసాయ పద్ధతులుపరిశ్రమ–విద్యా సహకారాన్ని ప్రోత్స హిం చడంలో ఈ భాగస్వామ్యం ఒక



ముఖ్యమైనఅడుగు అని ఆయన అన్నారు. ఈ ఒప్పందంలో అడ్వైసర్ ఆర్ అండ్ డి డాక్టర్ తులసిరామ్ నాయుడు, అసోసియేట్‌డీన్ డాక్టర్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో త్వరలో టైటానిక్ షిప్ ఎగ్జిబిషన్ ప్రారంభం

– శంఖుస్థాపన చేసిన డీ.జే ఎగ్జిబిషన్ యజమాని సీ.కే.దినేష్ కుమార్





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణం టిప్పుసుల్తాన్ మైదానం నందుఆదివారం డీ.జే ఎగ్జిబిషన్ యజమాని సీ.కే.దినేష్ కుమార్ చేతుల మీదుగా టైటానిక్ షిప్ ఎగ్జిబిషన్ పనులు ప్రారంభించారు.ఇందులో భాగంగా ధ్వజస్తంభం ఏర్పాటు చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ పూజా కార్యక్రమంలో ఎగ్జిబిషన్ కో ఆర్డినేటర్,సీనియర్ జర్నలిస్ట్ కలకడ వేణుగోపాల్,జనరల్ మేనేజర్ రవీంద్రనాథ్, న్యూస్ నౌ ప్రతినిధి నిఖిల్ సాయి,మేనేజర్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ యజమాని సీ.కే.దినేష్ కుమార్ మాట్లాడుతూమదనపల్లెలో24సంవత్స రాలుగా డీ.జే ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. అప్పటి నుండి మాకు అన్నివిధాలుగా సహకరిస్తున్న మా సంస్థ కో-ఆర్డినేటర్,సీనియర్ జర్నలిస్ట్ కలకడవేణుగోపాల్,జర్నలిస్టులకు, పోలీసులకు,అధికారులకుకృతజ్ఞతలుతెలిపారు. అదే విధంగాటైటానిక్‌షిప్ ఎగ్జిబిషన్ ప్రజలందరినీ ఉల్లాసపరుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# లంకమల అభయారణ్యంలో కూంబింగ్



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** లంకమల అభయారణ్యంలోని సమస్యాత్మక ప్రదేశాలలో కూంబింగ్ నిర్వహించినట్లు సిద్ధవటం రేంజర్ బి కళావతి తెలిపారు. సిద్ధవటం అటవీ శాఖ కార్యాలయంలో ఆది వారం ఆమె మాట్లాడుతూ కడప, డీఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాలతో ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని రోళ్ళబోడు, గొల్లపల్లి, సిద్ధవటం బీట్లలోని సమస్యాత్మక ప్రదేశాలలో కూం బింగ్ నిర్వహించామన్నారు. అటవీ ప్రాం తంలోని సమీప గ్రామాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు, కనబడితే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వా లన్నారు. అటవీసంపద కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రపంచంలోనేఅత్యంత విలువైన ఎర్రచందనం ఇతర దేశాలకు తరలకుండా కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందన్న విషయాన్నిప్రతిఒక్కరూగ్రహించా లన్నారు. అటవీ ప్రాంతా లను ఆనుకొని ఉన్న పంట పొలాల్లోకివన్యప్రాణులుసంచరిస్తే ఎటువంటి ప్రాణహానిని తలపెట్టకుండా గ్రామస్తులు వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. డిప్యూటీఫారెస్ట్‌రేంజర్ ఓబు లేసు,ఫారెస్ట్ బీట్, సహాయ బీట్ అధికారులు పాల్గొన్నారు.

# మత్స్య కారుల వలలు తెప్పలు దగ్ధం

**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్ :** రాజంపేట మండలంలో శనివారం పోలి చెరువుఒడ్డున మత్స్యకారులు ( యానాదులు) భద్రపరిచినవలలు,బోట్లు తదితర సామాగ్రిని శనివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు.పోలీ ఎస్టీ కాలనీకి చెందిన ఏడు కుటుంబాలకు చెందిన వలలు , బోట్లు సుమారు డెబ్బై వేల రూపాయల సామాగ్రిని గుర్తు తెలియని దుండగులు కాల్చి బూడిద చేశారని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనకు సంబంధించి కారణాలు తెలియరాలేదు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సికిందర్ బాధితుల తరపున మాట్లాడుతూ పోలీ ఎస్టి కాలనీకి సంబంధించిన యానాదులు కులవృత్తి అయినటువంటి చేపల వేట సామాగ్రిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కాల్చివేశారని వారికి తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి మత్స్యకారుల సామాగ్రిని కాల్చిన వారిపై వెంటనే చర్యలు తీసుకొని వారిని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- భాజపా గుప్పిట్లో కేంద్ర ఎన్నికల సంఘం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ విమర్శలు
- ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో టిడిపి,జనసేన,వైసిపి మద్ధతు ఎవరికి..?



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** బిజెపి గుప్పిట్లో కేంద్ర ఎన్నికల సంఘం పావుగా మారిందని,రాజ్యాంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మదనపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ ఆరోపించారు.ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు దేశం మనుగడకు ప్రమాదకరమన్నారు.కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలుగు దేశం,జనసేన,వైసిపి మద్దతునిస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నాయన్నారు. ఎన్నికల సంఘాన్ని తన ఆధీనంలోకి తీసుకొని ఓట్ల దొంగతనం,ఓటర్ల జాబితాను తారుమారు చేయడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యంగా ఒకే కుటుంబంలో 50 ఓట్లు ఉండడం,ఓట్లు తారుమారు పాల్పడడం జరుగుతోందన్నారు.దీనిని బట్టి చూస్తే కేంద్రంలో బిజెపి ఎలా అధికారంలోకి వస్తోందో స్పష్టంగా అర్థం చేసుకోవచ్చన్నారు. త్వరలో బీహార్ శాసనసభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 20 రోజులపాటు ఓటు చోరీ,వన్ మ్యాన్ - వన్ ఓటుపై ప్రచారం నిర్వహిస్తున్నారని దీనికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.ఇకపోతే ఉప రాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీ నాయకులు తెలుగు జాతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటుతామని గొప్పలుచెబుతున్నారని,అలాంటప్పుడు తెలుగు అభ్యర్థి అయిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతునిచ్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు గెలవలేమని తెలిసినప్పుడు అభ్యర్థిని నిలబెట్టడం ఎందుకని ఇండియా కూటమి అభ్యర్థి గురించి మాట్లాడడం బాధాకరమన్నారు.శాసనసభ ఎన్నికల్లో మీరు ఓడిపోతామని తెలిసి అభ్యర్థులను ఎందుకు బరిలోకి దించుతున్నారని ప్రశ్నించారు. ఇకపోతే ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే జిల్లాల పునర్విభజనలో భాగంగా మదనపల్లి జిల్లాగా ప్రకటిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.ఇప్పటికే అధికారంలోకి వచ్చి దాదాపు 17 నెలలు కావస్తున్నా ఆ ఊసెత్తలేదని,వెంటనే మదనపల్లెను జిల్లాగా ప్రకటించి ప్రజలు ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. అంతేకా కుండా ఏపీకి తలమానికమైన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయబోమనే మాట ప్రధాని నరేంద్రమోడీ ,ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు నూట రాకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని సందేహం వ్యక్తం చేశారు.పి-ఫోర్ విధానంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని,అందులో భాగంగానే విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు పన్ను తున్నారన్నారు.ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా అలా చేస్తే గత వైసిపి ప్రభుత్వానికి పట్టిన గతే,కూటమి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ప్రాంతీయ పార్టీల వల్ల రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదని,అటు దేశం,ఇటు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ తిరిగే అధికారంలోకి రావాలని స్పష్టం చేశారు.

# బద్దిపల్లి గుట్ట కాలనీకి దారి సౌకర్యం కల్పించండి

– అధికారులకు లబ్ధిదారులు విజ్ఞప్తి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** బి.కొత్తకోట పట్టణ సమీపంలోని బద్దిపల్లి వద్ద సర్వే నెంబర్ 1022 బద్దిపల్లి గుట్ట కాలనీ నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించింది. అందులో గృహాలు లేని నిరుపేదలకు ఇళ్ల పథకంలో భాగంగా అర్హులకు ఇంటి స్థలాలను మంజూరు చేశారు.దీంతో లబ్ధిదారులు శరవేగంగా ఇంటి నిర్మాణ పనులు చేపట్టారు.పనులు శరవేగంగా జరుగుతూ పునాదులు,గునాదులు తీయడంతో గృహాలు నిర్మిస్తున్న లబ్ధిదారులు సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారు.ఈ అంశంపై దీనిపై హౌసింగ్ అధికారులు స్పందించి రోడ్డు వేస్తామని తూతూమంత్రంగా వచ్చి చూసి వెళ్లారు.ఈరోజుకి రోడ్డు పరిస్థితి పట్టించుకోలేదని బద్దిపల్లి గుట్ట కాలనీ వాసులు తెలిపారు.రోడ్డు సౌకర్యం లేక గృహ నిర్మాణానికి పరికరాలు ఇసుక,రాయి, సిమెంట్ తీసుకు వెళ్లాలంటే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. అధికారులు ప్లాట్లు కేటాయించారేగానీ,రోడ్డు సౌకర్యంకల్పించడం మరిచారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో గృహాలు నిర్మాణాలు చేయడానికి వారికి ఏం చేయాలో బోధపడలేదు,రోడ్డు లేక కేటాయించిన స్థలాల్లో పెద్దపెద్ద రాతి బండలో ఉండడంతో జెసిపి గానీ,టాక్టర్స్ గాని ఎలా రావాలో తెలియక,ఎలా కొండ ఎక్కాలో తెలియక సతమతమవుతున్నారు. ఇప్పటికైనా లబ్ధిదారులు సౌకర్యం కోసం ముందుగా రోడ్డు ఏర్పాటు చేయాలని గృహాలు నిర్మిస్తున్న లబ్ధిదారులుతెలిపారు.సంబంధిత గృహ నిర్మాణ శాఖ వారు ఫ్లాట్ కేటాయించిన కాలనీకి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, రోడ్డుతోపాటు మౌలిక వసతులు అందించాలని లబ్ధిదారులు విజ్ఞప్తి చేశారు సంబంధిత అధికారులు హౌసింగ్ వారు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని లబ్ధిదారులు కోరారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న తులసి రెడ్డి

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** దేవపట్ల సర్పంచ్ ఆవుల వేణుగోపాల్ రెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి. ఆదివారం దేవపట్ల గ్రామం ఆవుల వాండ్ల పల్లెలో జరిగిన దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. వేణుగోపాల్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు .వారి కుటుంబ సభ్యులైన డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి , మల్లికార్జునరెడ్డిలనుపరామర్శించారు.ఈ కార్యక్రమంలో రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్నాథ్ రెడ్డి ,ఉత్తన్న, నాగరాజు ,ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.



నవకవిత్వం

## నోబెల్ శాంతికి ట్రంప్ ఆరాటం



నోబెల్ శాంతికి
ట్రంప్ ఆరాటం
విశ్వశాంతిని, విశ్వశ్రేయస్సుని
విస్మరించి
'నోబెల్ శాంతి' కోసం ఆరాట
పోరాటం
చిన్నపాటి విజయాలను
ఘనకార్యాలుగా వల్లెవేస్తూ
శాంతి దూతగా'ర్తించమంటూ
విన్నపాలు..వేడుకోలు..
తనకు వత్తాసు పలకని
దేశాలకు
అంతులేని సుంకాలతో
బెదిరింపులు
దేశ సార్వభౌమాధికారాన్ని
ధిక్కరించే వాణిజ్య ఆంక్షలు%శా
%అగ్రరాజ్యాధిపతి సాగించే
అంతులేని దుర్నీతి చర్యలు..!
యుద్ధ జ్వాలలతో రగిలిపోతున్న
రాజ్యాల మధ్య సంధి
ప్రయత్నాలంటూ
తానే పెద్దన్న పాత్రధారియై
నియంతృత్వ రీతిలో
నిర్ణయాలను రుద్దడం
మాట వినని దేశంపై
ప్రత్యక్ష దాడులు చేయడం
సుంకాలు మీద సుంకాలు
పెంచడం
శాంతికి సంకేతమా?
రోజుకోనిర్దయంతో అశాంతిని
సృష్టిస్తున్న
ట్రంప్ శాంతికాముకుడా?
నోబెల్ శాంతి బహుమతికి
అర్హుడా?

**పి.వి.ప్రసాద్**
**9440176824**

## సముద్ర రాక్షసి



అకాశం ఎందుకో చీకటిగా
సూర్యుడు దాగుడు మూతలతో
తారచుక్కల వెలుగు కనబడక
కారుమబ్బుల మెరుపుల గోల
సముద్రంలో సుడిపుట్టి
కదలి కెరటాలు ఎగిసిపడుతూ
అల్పపీడనం ఉద్రేకంగా
నేలకు చేరిన తుఫాన్ !
జోరువానల ఉప్పెనతో
గుండె గుడిసెలను కుదుపుతూ..
తీరవాసులను పరుగులు పెట్టిస్తూ..
అన్నదాతల ఆశలను నిర్వీర్యం చేస్తూ...
రహదారులు సముద్రం తలపిస్తూ...
వాగు వంకల చిత్తడితో
కార్మిక కర్షక చెమట చుక్కలను
గుండె గుడిసె జీవన చిత్రాలను
వాయుగుండ తుఫానులతో...
భారీవర్షాలు బతుకులను
ఆగమాగం చేస్తున్నాయి!!

**డాక్టర్ పగిడిపల్లి సురేందరు**
**8074856063**

# మెడికల్ కళాశాల నిర్మాణాలను గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

– 2026 కల్లా మెడికల్ కాలేజీని ప్రారంభించాలి – సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు డిమాండ్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మెడికల్ కళాశాల నిర్మాణం ఆగింది కాసుల కోసమేనని,కూటమి ప్రభుత్వం వైఖరితో కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు ఆరోపించారు.శనివారం సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు,సీపీఎం నాయకులతో కలిసి మదనపల్లెలో నూతనంగా నిర్మాణం చేపట్టిన మెడికల్ కళాశాల ప్రాంతాన్ని,నిర్మించిన భవనాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2022లో వైసీపి ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త మెడికల్ కళాశాలల ఏర్పాటుకు మదనపల్లె,ఆదోని,మార్కాపురం,పులివెందులలో అగ్రిమెంట్ చేసుకుందన్నారు. 2023 కల్లా భవనాలను పూర్తి చేసి,2024లో కళాశాలలను ప్రారంభించాలనుకున్నారన్నారు.ఇందులో భాగంగానే మదనపల్లెలో రూ.472 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే పనులు ఆలస్యంగా జరగడంతో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో–2025 నాటికి క్లాసులు ప్రారంభించాలని రూ.12 కోట్లతో తాత్కాలిక భవనాలకు నిధులు మంజూరు చేశారన్నారు.ఈ తాత్కాలిక భవనాలకు కోసం రూ.7 కోట్లు ఖర్చు చేస్తే అందులో కనీసం కోటి రూపాయల పనులు కూడా జరగలేదని ఆరోపించారు.బిల్డింగులు ప్రారంభం కాక మునుపే పూర్తిగా పాడైపోయాయని,వర్షం వస్తే ఉరుస్తూ,కూలిపోయే స్థితికి చేరాయన్నారు.మరి ఈ ధనమంతా ఎక్కడికి వెళ్లిందని ప్రశ్నించారు.ఈ క్రమంలో ప్రభుత్వం మారడంతో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే పూర్తిగా నిర్మాణాలను ఆపి వేశారని,ప్రారంభం కావాల్సిన మెడికల్ కాలేజీని ప్రారంభించలేదన్నారు.దీంతో నిర్మాణమైన భవనాల పెచ్చులు ఊడిపోయే స్థితికి చేరడంతో పాటు నిర్మాణ ప్రదేశంలో రూ.10 కోట్ల విలువైన వస్తు సామాగ్రి పాడైపోయే దుస్థితికి చేరాయన్నారు.ఈ డబ్బంతా ప్రజల మీదపడే భారమేనన్నారు. కూటమి ప్రభుత్వం పి4 విధానాన్ని తీసుకొచ్చి ప్రజాధనం కొల్లగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తుందని,ఇది దుర్మార్గమైన చర్య అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మెడికల్ కాలేజ్ మంజూరు చేసిన రూ.472 కోట్లలో ఖర్చయినవి పోనూ తక్కిన రూ.400 కోట్లను వెంటనే విడుదల చేసి మెడికల్ కాలేజ్ భవన నిర్మాణాలు పూర్తి చేసి 2026లో కాలేజీని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీతో కలిసి వచ్చే శక్తులను,రాజకీయ పార్టీలను,ప్రజా సంఘాలను ఏకం చేసి రాష్ట్రస్థాయి ఆందోళనకు పిలుపునిస్తామన్నారు.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సర్వజన బోధనాసుపత్రిగా మార్పు చేయడంతో ఇక్కడి ప్రజలు ఎంతో సంతోషించారన్నారు. మెరుగైన వైద్య సౌకర్యాలు అందు తాయని,అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటాయని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారన్నారు. 2024 లో మెడికల్ కాలేజ్ ప్రారంభం కానున్న క్రమంలో ప్రొఫెసర్లు,అన్ని విభాగాల హెచ్ఓడీలు, వైద్య సిబ్బంది నియమింపబడ్డారు.రూ.12 కోట్లతో బిల్డింగ్ పనులు ప్రారంభించారు.అయితే కూటమీ ప్రభుత్వం రాగానే వీటన్నిటిని నిలుపుదల చేసి,వైద్యులను,వైద్య సిబ్బందిని తరలించి మదనపల్లె ప్రజల ఆశలపై నీళ్లు చల్లారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే మెడికల్ కళాశాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరిశర్మ, రామకృష్ణ, రామ్మూర్తి, శ్రీరాములు,రాజు,కృష్ణప్ప,అఫ్రిది,జయబాబు,సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# చామర్తినీ కలిసిన వీరబల్లి మండల తహశీల్దార్ ఖాజాబీ



**వీరబల్లి,మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ చమర్తి జగన్‌మోహన్‌రాజునివీరబల్లిఎమ్మార్వోమర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు.ఈసందర్భంగా చమర్తి మాట్లాడుతూ అధికారులు సమర్ధవంతంగా పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, అందరం కలిసి అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.

# విశ్వం సీబీఎస్సీ పాఠశాలకి అరుదైన గౌరవం


– డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ ప్రిన్సిపల్స్ అవార్డు

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** విశ్వం సీబీఎస్సీ స్కూల్ తన సంస్థలో శ్రేష్ఠత మరియు ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందిస్తూ,విద్య పట్ల అసాధారణమైన అంకితభావాన్ని ప్రదర్శించి,దూరదృష్టి గల నాయకురాలిగా ఉన్న డాక్టర్ జె.రోజ్లిన్ ప్రియకు ప్రతిష్టాత్మకమైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ ప్రిన్సిపాల్ అవార్డును అందుకోవడం ఆనందంగా ఉంది.డాక్టర్ ప్రియ తన అవిశ్రాంత కృషి ద్వారా విద్యార్థులు,ఉపాధ్యాయులు మరియు సమాజానికి సాధికారత కల్పించి,విద్యా రంగంపై శాశ్వత ప్రభావాన్ని చూపింది.యువ మనస్సులను పెంపొందించడం మరియు విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం పట్ల ఆమె నిబద్ధత ఆమెకు ఈ గౌరవనీయమైన గుర్తింపును తెచ్చిపెట్టింది. ఎడ్యుటెక్ఎక్స్‌పో నిర్వహించిన సర్వే ఆధారంగా ఉత్తమ నాయకుల నామినేషన్ ప్రక్రియను షార్ట్‌లిస్ట్ చేశారు.వారిలో ఉత్తములను ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేశారు.ఈ అవార్డు ప్రదానోత్సవం శుక్రవారం హైదరాబాద్‌లోని నియో కన్వెన్షన్‌లో జరిగింది.విద్యకు ఆమె చేసిన విశేష కృషికి గుర్తింపుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మనవడు డాక్టర్ సుబ్రమణ్యం శర్మ ఈ గౌరవనీయమైన అవార్డును డాక్టర్ జె.రోజ్లిన్ ప్రియకు అందజేశారు.ఈ గౌరవానికి చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి ప్రిన్సిపాల్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ గుర్తింపు ఆమెకు విద్య యొక్క భవిష్యత్తును రూపొందించడంలో మరియు రాబోయే తరాలకు సాధికారత కల్పించడంలో ప్రేరణనిస్తుందని ఆశిస్తున్నా మన్నారు.

# వికలాంగుల పింఛన్లు రద్దు చేసే విధానాన్ని ప్రభుత్వం విరామించుకోవాలి

సిఐటియు డిమాండ్

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు సిఐటియు కార్యాలయంలో అర్హులైన వికలాంగుల పింఛన్లు రద్దు చేసే విధానాన్ని ప్రభుత్వం తక్షణం విరమించుకోవాలని, అన్నమయ్య జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి పి జాన్ ప్రసాద్, విభిన్న ప్రతిభావంతుల మండల కన్వీనర్ కర్రతోటి.హరి నారాయణ, రైల్వే కోడూరు సిఐటియు ఆఫీసులో విలేకర్ల సమావేశంలో డిమాండ్ చేశారు. వికలాంగులు పింఛన్ దారులు అనర్హులు పేరుతో నిజమైన వికలాంగులకే పింఛన్ రద్దుకు నోటుసులు ఇచ్చారని నోటుసులు అందుకున్న వారు ఒక్కరు కూడా అనర్హులు లేరన్నారు. అనార్హులకి, రద్దు చేస్తే అభ్యంతరం లేదని, నిజమైన వికలాంగులకు, నోటీసులు ఇచ్చారన్నారు. తిరిగి డాక్టర్ సర్టిఫికేట్ తెస్తేనేపింఛన్అని చెప్తున్నారు అన్నారు. అనర్హులైన వారికి ఒక్కరికి కూడా నోటుసులు ఇవ్వలేదన్నారు. అనర్హులను గ్రామాల్లోనే గుర్తించి గ్రామ సచివాలయంలోనేపింఛన్లు రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం గ్రామాల్లోనే నిజమైన అనర్హులని గుర్తించి వారి పింఛన్లు రిపోర్ట్ ఇచ్చిన డాకర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలన్నారు . 40% ఉంటేనే పెన్షన్లు ఇస్తున్నారని, 30% ఉన్న, నిరుద్యోగులు అయితే పెన్షన్లు ఇవ్వాలనికోరారు.పెన్షన్లు,ఎన్డీఏకూటమి, దయాదక్షిణాలతోఇవ్వలేదని,వికలాంగుల పోరాటంతోనే, సామాజిక పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు. దాదాపు లక్ష మందికి, నోటీసులు ఇచ్చారన్నారు. వారికి పెన్షన్ వచ్చే పరిస్థితి లేదన్నారు. ఎవరైనా అనర్హులు ఉన్నారని ఫిర్యాదు చేస్తేనే, విచారించి, నోటీసు వాళ్ళన్నారు. ఏ విచారణ లేకుండా, నోటీసులు, నిజమైన వికలాంగులకు, ఇవ్వడంతో, వికలాంగులుఆందోళనలోఉన్నారని భయభ్రాంతులకు గురయ్యారని, ఆవేదన వ్యక్తం చేశారు.




హైకోర్టు కూడా, పెన్షన్ తీసే అధికారం ప్రభుత్వానికి లేదని, కొత్తవారికి, అర్హులకు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. నిజమేన పెన్షన్ దారులు అర్హులకు ప్రభుత్వం పింఛన్లు రద్దుకోసం ఇచ్చిన నోటుసులు వెంటనే రద్దుచేసి సెప్టెంబర్ నెలనుండిపింఛన్లుసక్రంగాపంపిణి చేయాలన్నారు. ఓ పక్క నిరుద్యోగంతో, మరోపక్క అంగవైకల్యం వికలాంగులుపనిలేకఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. విభిన్న ప్రతిభావంతులైనవికలాంగుల చేస్తున్న పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు.

# 30 సంవత్సరాల చరిత్ర తిరగరాసిన కూటమి ప్రభుత్వం

▪ గూడుపల్లి/ కాలువపల్లె రోడ్డుకు మహర్దశ ▪ రూ 23.93 కోట్లతో నాలుగు రోడ్లకు శంకుస్థాపన.. దాసరిపల్లి జయచంద్రారెడ్డి





**ములకలచెరువు, మేజర్ న్యూస్** : తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఆదివారం తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి రూ23.93 కోట్లతోనాలుగు రోడ్లకు శంకుస్థాపన హర్షద్వారాల మధ్య ప్రారంభించారు.ఆయన నియోజకవర్గంలోని పీటీఎం మండలం బెట్టకొండ రోడ్డుకు రూ 3.71 కోట్లు, ములకలచెరువు మండలంలోని గూడుపల్లి రోడ్డు రూ5.54 కోట్లు, కాల్వపల్లి రోడ్డుకు రూ 7.03 కోట్లు, తంబళ్లపల్లె నుండి కోసువారిపల్లె రోడ్డుకు రూ7.65 కోట్ల నిధులతో రోడ్ల నిర్మాణాలకుశంకుస్థాపనలుచేశారు.ఈ సందర్భంగా సంబంధిత గ్రామాల ప్రజలు జయచంద్రారెడ్డికి పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికి గత వైకాపా పాలనలో గతుకుల రోడ్లతో ఇబ్బందులు పడ్డామని నేడు మీ కూటమి ప్రభుత్వం రోడ్డు నిర్మాణాలు చేపట్టడం హర్షనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల చరిత్ర తిరగరాసిన కూటమి ప్రభుత్వంఅని గత వైకాపా నాయకులు తంబళ్లపల్లె నియోజకవర్గం లో ఇసుక,మైనింగ్, పేదల భూములుకొల్లగొట్టడమేకాకమట్టినిసైతం మింగేసారని విమర్శించారు. తంబళ్లపల్లెలో పెద్దిరెడ్డి అవినీతి దందా కోసం వాడిన వాహనాలతో రోడ్లు నాశనమైతే మా కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. మా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం చేయడంతో పాటు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రోటోకాల్ పాటించిన ఘనత మాదేనన్నారు. ఈ రోడ్ల శంకుస్థాపనల కార్యక్రమాలలో దాసరిపల్లి జయచంద్ర రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికి జయ జయ ద్వానాలు పలికారు. ఆయన వెంటపంచాయతీరాజ్ ఏఈ అనిత, సమన్వయకర్త సీడ్మల్లికార్జుననాయుడు,కాంట్రాక్టర్ కృష్ణమోహన్ నాయుడు,సురేంద్ర నాయుడు, కిట్టన్న, త్యాగరాజు, సురేష్, సుబ్బి నాయుడు,కేవీ రమణ, జ్ఞానేందర్, చాంద్బాషా, ప్రభాకర్, జనార్ధన్ రెడ్డి, , ప్రసాద్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, రామప్ప,రామాంజులు, ఉత్తమ్ రెడ్డి, తులసీధర్ నాయుడు, కృష్ణమూర్తి నాయుడు,శివకుమార్, బేరీ శ్రీనివాసులు, రామచంద్ర,, వీరాంజనేయులు, సోమశేఖర్, ఆనంద్, లక్ష్మీనారాయణ నాయుడు, రెడ్డప్ప నాయుడు, నాగేంద్ర నాయుడు, నిజాముద్దీన్, పీర్ల మాబు,జగదీష్, భాస్కర్, అల్లావుద్దీన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న ఆడదోమ జ్వరాలతో ప్రజలు

▪ అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచన ▪ ఇటు మధ్య కురిసిన వర్షాలకు విపరీతంగా దోమల బెడద

**చిట్వేలు మేజర్న్యూస్ :** ఇటు మధ్యకాలంలో కురిసిన వర్షాలకు బురదగుంతల్లో నిలిచిన మురికి నీరు వేపుగా పెరిగిన పిచ్చి మొక్కలు తో ఆడదోమ విజృంభిస్తుంది. చిట్వేలి మండల వ్యాప్తంగా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు జ్వరాల బారిన పడి ఆసుపత్రులకు పరిగెత్తుతున్నారు. మరి ఈ చిన్న పిల్లలకైతే జలుబు, దగ్గు,తో మొదలై లో ఫీవర్ రావడంతో పాటు మరికొందరు పిల్లలకి వాంతులు, విరోచనాలు, రావడంతో ఆ కుటుంబంలోని పెద్దలు పిల్లలను చూసి బాధపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అన్ని గ్రామ పంచాయతీల్లో సాయంత్రం సమయంలో దోమల బెడదను పారదోలే పిచ్చికారి చేసే పొగతో కూడినయంత్రాన్ని ఏర్పాటు చేస్తే దోమల బెడద కాస్త తగ్గుతుందని ప్రజలు తెలియజేస్తున్నారు. దోమల ఉత్పత్తి తగ్గాలంటే మన పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలని తరచూ పిల్లలకు చేతులు కడుగుతూ సబ్బుతో శుభ్రపరచుకొని భోజనం పెట్టేటప్పుడు తల్లితండ్రులు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. కాచిన నీటిని వడపోసి పిల్లలకు తాపించాలని తద్వారా విరోచనాలు వాంతులు తగ్గుముఖం పడతాయని





వైద్యులు అంటున్నారు. ప్రజల మాట ఎలా ఉంది వైద్యులు సూచనలు ఇచ్చే దానికన్నా గ్రామాలలో వైద్య సేవలు నిర్వహించి తగిన వైద్యం అందిస్తే ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా పేదలకు భారం తగ్గుతుందని అంటున్నారు. ఇంటి పరిసరాల వద్ద గుంతల్లో బురద నీరు ఉంటే వాటిని తొలగించి శుభ్రపరిచి దోమల ఉత్పత్తిని నివారించవచ్చు ఆరుబయట తొట్టిలో నీరు నిలువ ఉండడం పల్లె వాతావరణం లో పశువుల దిబ్బలకు ఇండ్లకు దూరంగా ఉండడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. మన ఆరోగ్యం మన చేతిలో ఉందన్న మాట మనము మరవకూడదని తగు జాగ్రత్తలు ద్వారా దోమల బారి నుండి బయట పడవచ్చని వైద్యులు పల్లెల్లో తిరిగి ప్రజలకు అవగాహన కల్పించి అనారోగ్యం పాలు కాకుండా ఆరోగ్యంగా ఉండేలా వైద్యాధికారులు చొరవ చూపాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## కళాకారులకు మౌలిక వసతులు కల్పించాలి

టీటీడీ, డిపిఓ ప్రశాంతికి వినతి పత్రం అందజేసిన కళాకారుల సంఘం అధ్యక్షుడు సాంబశివ



**ఒంటిమిట్ట, మేజర్న్యూస్ :** ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో భజనకళాకారులకుఅన్నిమౌలికవసతులనుకల్పించాలని అలాగే కళాకారులకు బస్సు చార్జీలు చెల్లించాలని బస చేసేందుకు రూము ఏర్పాటు చేయాలని శుక్రవారం మధ్యాహ్నం ఒంటిమిట్ట దేవస్థానం టీటీడీ, డిపిఓ ప్రశాంతి కి కడప అన్నమయ్య జిల్లా కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాంబశివ వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా కళాకారుల సంఘం అధ్యక్షుడు సాంబశివ మాట్లాడుతూ టిటిడి డిపిఓ ప్రశాంతి మేడం సానుకూలంగా స్పందించారని వినతి పత్రంలో వ్రాసిన అంశాలను ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు ఈ విషయంపై తాము కూడా సంతృప్తి చెందామని భక్తి భావం దైవచింతనతో కలలను మరుగు పడకుండా వాటికి ప్రాణం పోస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాకారులు వెంకటసుబ్బయ్య, నాగయ్య, యానాదయ్య పాల్గొన్నారు.

## నల్ల గంగమ్మ ఆలయానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు

భక్తులతో కిటకిటలాడిన అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలు



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో కొలువై ఉన్న దేవర రాయి నల్ల గంగమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులు క్యూ లైన్ లలో వెళ్లి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ ఈవో కొండారెడ్డి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

## జగన్మోహన్ రాజును సన్మానించిన సుండుపల్లె,వీరబల్లి మండల నేతలు

**రాయచోటి ,మేజర్ న్యూస్ :** రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన రాజు విద్యాసంస్థల అధినేత,రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజును ఆదివారం సుండుపల్లె,వీరబల్లి మండలాల టిడిపి నేతలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సుండుపల్లి మండలానికి చెందిన బిజెపి నాయకులు మహేశ్వర రాజు,టిడిపి నాయకులు నాగేశ్వరరాజు (చిన్నబాబు)లు,వీరబల్లి మండలానికి చెందిన మొదటి వార్డ్ మెంబర్, రవి ప్రకాష్ రాజు,శరత్ రాజులు చమర్తి జగన్మోహన్ రాజు, శోభారాణి, (దంపతులను)ను మర్యాదపూర్వక కలిసి శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

